## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 101

# దేవుని యొక్క నివాస స్థలము

## (The Dwelling Place of God)

ఎఫెసీ 2:18-22, "ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మ యందు తండ్రి సన్నిధికి చేరగలిగి యున్నాము. కాబట్టి మీరిక మీదట పరజనులును పరదేశులువై యుండక, పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని ఇంటివారునై యున్నారు. క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయమై యుండగా అపొస్తులులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. ప్రతికట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందుచున్నది. ఆయనలో మీరు కూడా ఆత్మ మూలముగా దేవునికి నివాసస్థలమై యుందుటకు కట్టబడుచున్నారు"..

గమనించండి. నిత్యజీవమును కలిగియున్నవారు, ఒకదూత, ఒక నక్షత్రము, ఒక కెరూబు లేక ఏదైనా ఎన్నడైనా అక్కడ యుండకమునుపే, మీరు ఆయనలో, ఆయనతో మరియు ఆయనయొక్క ఆలోచనలో యున్నారు. అదే నిత్యజీవము. మరియు నీవు నిత్యజీవమును కలిగియున్నావు (యోహాను 5:24), నీవు ఎల్లప్పుడు యుండి యున్నావు. నీ ఉనికి ఇక్కడ యుంచుటకాదు, అయితే ఆ అనంతుడైన దేవుని యొక్క రూపము మరియు ఆకారము....

మరియు ఆయన అనంతుడు కానట్లైతే, ఆయన దేవుడుకాడు. దేవుడు అనంతుడుగా యుండియుండాలి. (1రాజులు 8:27), మనము మితమైనవారము. ఆయన మితములేని వాడు మరియు అంనంతుడై యున్నాడు. తె॥తా॥దారుడు, మరియు ఆయన అన్నిచోట్లయున్న వాడు, అన్నియూ ఎరిగినవాడు మరియు సర్వశక్తిమంతుడు. ఆయన అలా యుందనియెదల, 'అప్పుడు ఆయన దేవుడుగా యుండలేదు. ఆయన సమస్తమును ఎరిగినవాడు, అన్ని స్థలములను ఎరిగినవాడు, కారణము ఆయన అన్ని స్థలములలో యున్నవాడు. ఆయన ఒక జీవియై యున్నాడు. ఆయన ఒకగాలివంటివాడుకాడు. ఆయన జీవియైయున్నాడు. ఆయన ఒక

గృహములో నివాసముచేయును (నిర్గ 25:40; హెబ్రీ 8:1-5). అయితే ఆయన సర్వజ్ఞానియై యున్నందున, అన్నిటిని ఎరిగియున్నవాడు, అది ఆయనను, అన్నిచోట్ల యున్న వానిగా చేస్తుంది, కారణము జరుగుచున్న సమస్తమును ఆయన ఎరిగి యున్నాడు. అక్కడ ఆయనకు తెలియకుండా రెప్పవేయు ఈగ అక్కడలేదు. మరియు అక్కడ ప్రపంచమునునది లేనప్పుడు ఆయన దానిని ఎరిగి యుండెను, ఎన్నడైనా ప్రపంచమనునది. అక్కడ లేనప్పుడు, అది ఎన్నిసార్లు రెప్పలు వేస్తుందో, మరియు అది ఎంత క్రొవ్వుకలిగి యుండెనో ఆయన ఎరిగియుండెను. అదే అనంతుడనగా యైయున్నది. మన మనస్సులతో దానిని మనము ఆలోచించలేము. అయితే అది దేవుడైయున్నాడు, అనంతుడు! (1)

ఇప్పుడు, "అనంతుడు", అనుమాటను ఏ భాషలోనైనా ఏ మాటలోనికియైనా క్రిందికి బద్దలు కాజాలదు. అందుచేత, దేవుడు అనంతుడై యుండి, సర్వజ్ఞానియై యుండి, ఆయన సమస్తమును ఎరిగియున్నాడు, మరియు అన్ని స్థలములలో అన్ని సమయములలో జరుగుచున్న సమస్తమును ఆయన ఎరిగియున్నాడు. అయితే ఆయనే స్వయముగా ఒకవ్యక్తియై యున్నాడు, ఒక స్థలములో నివసించుచున్నాడు. అందుచేత మనము ఆయనను సర్వజ్ఞాని అని ఆయనను పిలుస్తాము. (2)

దేవుడు సర్వశక్తిమంతుడు, సర్వాంతర్యామియై యున్నాడు. సర్వజ్ఞానియై యున్నందున, అది ఆయనను సర్వాంతర్యామిగా చేస్తుంది; ఆయన సమస్తమును ఎరిగియున్నాడు. అయితే కేవలము గాలియున్నట్లుగా దేవుడులేదు, కారణము దేవుడు ఒక నివాసస్థలమును కలిగి యున్నాడు. దేవుడు ఒక కట్టుకథ కాదు. దేవుడు ఒక వ్యక్తియై యున్నాడు; దేవుడు, యేసు. ఆయన, దేవుడు (ఒక వ్యక్తి), ఒక జీవియై యున్నాడు. అందుచేత, ఆయన సర్వజ్ఞానియై యున్నాడు. సర్వాంతర్యామి, సర్వశక్తిమంతుడు, మరియు అనంతుడు.

ఇప్పుడు, అనంతుడుగా యుండుటకు, ఆ మాట "అనంతమైనవాడు", నుండి వస్తుంది, "అనగా ఆయనకు పరిమితిలేదు". ఆయన నిత్యుడైనవాడు, నిత్యమైనది అనగా అది ఒక చక్రమువలెయున్నది. అది చుట్టూ, మరియు చుట్టూ వెళుతుంది, మరియు నీవు అది ఎక్కడ ఆరంభమైనదో మరియు అది ఎక్కడ

అంతమవుతుందోనని నీవు కనుగొనుటకు. ప్రయత్నము చేస్తావు. దానికి ప్రారంభముకాని లేక అంతముకాని లేదు.

ఈ విధముగా, ఉంచబడియున్న ఒక గొప్ప వజ్రమువలె దేవుడున్నాడు. మరియు ఆత్మయొక్క వరములు ఈ వజ్రముయొక్క ప్రతిబింబిమైయున్నది, అది ఈ గొప్ప వజ్రము కిరణములను ప్రతిబింబించుచున్నవి. సంఘములోని 9 ఆత్మ సంబంధమైన కృపావరములు వలె, అది 9 కిరణములవలె సంఘములోనికి పరిశు ద్ధాత్ముడు ప్రతిబింబించుచున్నాడు. ఒక గొప్ప వజ్రమైన (దేవుడి నుండి నడచుట, ఎలాటి వెలుగైయున్నది. (3)

ఆయన యొక్క గొప్ప ముందు జ్ఞానము వీటిని ఆయనకు చెపుతుంది, ముందు జ్ఞానముద్వారా, ఆయన సర్వాంతర్యామియై యున్నాడు, కారణము ఆయన సర్వజ్ఞానియై యున్నాడు, సర్వజ్ఞాని కారణము ఆయన సర్వాంతర్యామియై యున్నాడు. అందుచేత, ఆయనయొక్క ముందు జ్ఞానముద్వారా... ఇప్పుడు, ఆయన కేవలము భూమి మీదయున్న గాలివలె యుండ (లేదు, కారణము ఆయన ఒక జీవిలై యున్నారు. ఆయన ఒక కట్టుకథ కాదు, ఆయన జీవియైయున్నారు. ఆయన జీవిస్తారు. ఆయన ఒక ఇంటిలో సహితము జీవిస్తారు (యెషయ 00:1–2), ఆయన పరలోకము అను స్థలములో జీవిస్తారు, మరియు అందుచేత, ఆయన సర్వాంతర్యామియై యున్నదని, సమస్తమును ఎరిగియున్నందున, అప్పుడు ఆయన సర్వాంతర్యామియై యున్నాడు, కారణము ఆయన సమస్తమును ఎరిగినవారైయున్నారు. (4)

"సర్వోన్నతుడు హస్తకృతాలయములలో నివశింపడు" (అ॥ 7:48). మరియు మరొక స్థలములో (యెషయ 60–1) లో ఆయన చెప్పియున్నాడు. "ఒక రీరమును నాకు అమర్చితివి, చూడండి, బలియు, అర్పణలను, కట్టడములను అలాంటివి నీవు కోరలేదు, అయితే నీవు నాకు ఒక శరీరమును అమర్చినివి (హెబ్రీ 10:5–6), మంచిది, అప్పుడు దేవుడు నివాసము చేసిన శరీరమును గూర్చి (క్రీస్తులో) ఆయన మాట్లాడుచున్నాడని మనము గ్రహిస్తాము (యోహాను 2:19–21), (5)

ఆయన ఒక దైవమానవుడు, ఆయన దేవుడు. ఆయన కన్యకకు జన్మించి యున్నాడు. దేవుడు, యెహోవా, దేవుడు ఒక చిన్న కన్యకను ఆవరించి, కన్యకకు

జన్మించిన దేవుని కుమారుని తెచ్చెను (యెషయ 7:14), మరియు అది స్వయముగా యెహోవా నివశించు ఒక గుదారముగా యుండెను. యెహోవా ఒక మాంసపు గుడారములో నడిచెను, మరియు పాపమునకు వెలచెల్లించెను (2 కొరింధీ 5:18–19). నీవు ఎన్నడూ ఆయనను ఒక ప్రవక్తగా 'యుండనియ్యవద్దు, ఆయన ప్రవక్తల యొక్క దేవుడైయున్నాడు! నిశ్చయముగాయై యుండెను. ఒక మంచి మనిషి కంటె ఆయన ఎక్కువైనవాడుగా యజండెను. ఆయన మంచి మనుషులయొక్క దేవుడై యుండెను.

ఇప్పుడు, కొలతలేని ఆత్మను దేవుడు క్రీస్తుకు ఇచ్చెను (యోహాను 3:34). అది నిజమేనా? దేవునియొక్క సంపూర్ణత క్రీస్తులోయుండెను. (కొలస్సీ 2:9–10). ఆయన దేవుడైన ఇమ్మానుయేలుయై యున్నాడు. మనకు అది తెలుసు. దానిని గూర్చి మన మనసులలో ఏ అనుమానము లేదు. నేను సరిగ్గా చెప్పియున్నట్లుగా, 'సముద్రమంతయూ నిండుగా నీళ్ళతోయున్నది. సముద్రములోని నీళ్ళన్నియూ క్రీస్తులో యున్నవి. అయితే ఒకచిన్నవరము ఇక్కడ పనిచేయుటను మీరు చూస్తున్నారు, అది దానిలోయున్న ఒకచిన్నభాగము, ఒక చెంచాలోని నీళ్ళువలె, ఒక చుక్క నీరు, "నేను దానిని చూడగలను. అయితే క్రీస్తులో దేవునియొక్క సంపూర్ణతయుండెను (రోమా 12:6). ఆయన కొలతలేని ఆత్మను కలిగియుండెనని బైబిలు చెప్పినది, చూడండి? కొలతలేని ఆత్మ, ఆయన పరిమితి లేనివాడుగా యుండెను, మార్గములేదు, ఆయన దేవునియొక్క ఆత్మను కలిగియుండెను.

ఇప్పుడు, ఒక దినమున, ఆయన ఆత్మ క్రీస్తులో సంపూర్ణముగా నివశించునని ఆయన ఎరిగినవాడై, మనిషిలోయున్న ఆ వరమును ఆయన వాడుకొనగోరెను, అదే యేసు అను పిలువబడు శరీరము, అదే ఆయనయొక్క నివాస స్థలము. శరీరము ఒక ఆలయమై యున్నది. దేవుడు భూమిమీద శరీరములో గుడారము వేసుకొనెను. సహొూదరులారా! మీరు దానిని నమ్ముతారా? క్రీస్తు దేహములో (యోహాను 1:1–3, 14–18), (7)

మోషే క్రింద పాతనిబంధనలో మనము దానిని గ్రహిస్తాము, ఏ పాఠకునికైనా తెలియును, అరణ్యములోని దేవునియొక్క ఆలయము ఏర్పాటులో అక్కడ మూడు

గదులున్నవి. రెండు తెరలున్నవి (సంఖ్యా 7:89, నిర్గ.25:22, 33:7-11). మొదటి భాగము సంఘము, తరువాతది పరిశుద్ధ స్థలము, తరువాత అతి పరిశు ద్ధ స్థలమైయున్నది.

అది దేవునియొక్క ఇల్లు అది దేవునియొక్క నివాస స్థలము (నిర్ల 40:34-38), అది నీయొక్క నివాసస్థలమై యున్నది. ఇప్పుడు, నీవు మూడుగదులున్న ఇంటిలోనే జీవిస్తావు. గుర్తుంచుకో, నీవు రెండు పడకగదులను కలిగియుండవచ్చు. నీవు మూడు వంటగదులను కలిగియుండవచ్చు. అయితే నీవు మూడు గదులున్న ఇంటిలో మాత్రమే నివశిస్తావు (1 థెస్స 5:23-24), దేవుడు మూడు గదుల ఇంటిలో నివాసము చేశాడు. దేవుడు ఈ భూమిమీద యున్నప్పుడు, ఆయన మూడు గదులున్న ఇంటిని ఆక్రమించుకొని యున్నాడు. యేసుక్రీస్తుయొక్క ఆత్మ, శరీరము, మనస్సులో, (8)

ఇప్పుడు, ఇక్కడ సంభవించియున్నది అదియే. ఓ, ఇది నేను దానిని ఎక్కడ ప్రేమిస్తానో సరిగ్గా అక్కడికి తీసుకొనివెళుతుంది. చూడండి? లోగోస్, ఈ గొప్ప ఊట, ఈ గొప్ప ఆత్మ యొక్క ఊట, దానికి ప్రారంభము లేదు మరియు అంతములేదుబీ ఈ గొప్ప ఆత్మ, సృష్టిలో రూపుదిద్దుకొనుటకు ఆరంభమాయెను, దానినుండి బయలువెళ్ళిన లోగోస్, అనగా దేవునియొక్క కుమారుడు. ఆత్మకలిగి యున్న దృశ్యమైన రూపము అది మాత్రమే. మరియు అదియే వాక్యశరీరముయై యున్నది, అనగా భావము ఒక శరీరము, మరియు ఆ శరీరము ఒక మనిషివలె యున్నది.

ఆ బండ ప్రక్కగా దాటివెళ్ళుచుండగా మోషే దానిని చూసియున్నాడు (నిర 33:19- 23), మరియు అతడు దానివైపు చూశాడు. “అది ఒక మనిషి యొక్క వీపు భాగము వలె యుండెను”.

ఇక్కడ మనము చనిపోయినపుడు అదేవిధమైన శరీరమును మనము పొందుతాము, “ఈ భూసంబంధమైనగుడారము శిధిలమైపోయినను, మరొక నివాసము ఇదివరకే మనకొరకు వేచియున్నది”. (2 కొరింథీ 5:1). అది అదేయై యున్నది. మరియు అదే వాక్యశరీరమై యున్నది, అదియే దేవుని కుమారుడు. ఆ

కుమారుడు, ఆ లోగోస్, శరీర మాయెను, కారణము మనము శరీరములో ఉంచబడినాము. మరియు లోగోస్, వాక్య శరీరము, (యోహాను 1:1-2, 14) మన మధ్య శరీరధారి ఆయెను, మరియు అది నివాసస్థలముగాక మరేదియు కాదు, కారణము ఆ పూర్తి ఊట ఆయనలో నివశించెను, (కొలస్సీ 29-10), ఓ, మీరు దానిని చూస్తారా? అది అక్కడయున్నది. (9)

ఇప్పుడు, మత్తయి 28:18లో మనము దీనిని చదువుతాము. ఆయన సిలువ వేయబడి మరియు మూడవదినమున తిరిగిలేచిన తరువాత, ఆయన తన శిష్యులను కలుసుకొని, మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి, ఆయన అన్నాడు. "పరలోకమందును భూమియందును సర్వాధికారము నాకు ఇయ్యబడియున్నది. పరలోకము లోని సర్వాధికారము మరియు భూమిమీద సర్వాధికారము నాకు ఇయ్యబడియున్నది". అది ఏమైయున్నది? మనిషి మరియు దేవుడు ఐక్యమైనారు. లోగోస్ శరీరధారిగామారి మరియు చంపబడి, మన నీతీకరణము కొరకు తిరిగిలేచెను. మరియు అప్పుడు ఇమ్మానుయేలుగా శాశ్వతముగా మరియు శాశ్వతముగా అభిషేకించబడెను (మత్తయి 1:21- 23). దేవుడు తన నివాస స్థలమును ఒక సింహాసమునుండి అదిగో స్థలములలోనికి, తన కుమారుని హృదయములోనికి, క్రీస్తుయేసులోనికి, శాశ్వతముగా ఏలుటకు మరియు నివశించుటకు మార్చివేసెను. "దేవుడు క్రీస్తులో యుండెను". (2 కొరింధీ 5:18-19). ఆయనే ఆత్మయొక్క చివరి విశ్రాంతి స్థలమైయున్నాడు.

మీకు అది తెలుసా, ఒక దినమున, ఆత్మ ఒక గుడారములో, ఒక పరదాక్రింద నిలిచియుండెను. "మరియు సొలోమోను ఆయనకు ఒక ఇంటిని నిర్మించెను. (2 దిన.వృ. 5 అ॥). కానీ, ఎలాగైనను, సర్వోన్నతుడు మనుష్యుల హస్తములతో నిర్మించిన గృహములలో నివశింపడు" అయితే నాకు ఒక దేహమును నిర్మించితివి".

అ॥కా॥ 7:44-50 లో సైపను చెప్పినప్పుడు, "అందరూ దానిని ముందు చూసి యుండిరి. వారు ఆయనకు ఒక గుడారమును నిర్మించిరి, మోషే దానిని చేసెను, ఒక గుడారమును నిర్మించి, అక్కడ దానిలో మందసమును ఉంచెను, కారణము దేవుడు కరుణా పీఠములమీద యుండెను. ఆయన అక్కడ నివశించలేదు". మంచిది.

తరువాత, "నాకు ఒక దేహమును నిర్మించితివి" ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శరీరము, మరణమును తీసుకొనుటకు దేవదూతలకంటె తక్కువవాడుగా చేయబడెను; మరియు ఎవ్వరూకాదు, సర్వోన్నతుడగు ఆయనే, క్రీస్తు; సమాధానకర్త, రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు, సృష్టికర్త, విశ్వములోని ప్రతి నక్షత్రము. (10)

తండ్రియగు సర్వశక్తిగల యెహోవా దేవుడు, యేసుక్రీస్తుగా పిలువబడు గుడారములో నివశించుచున్నాడు. అది అభిషేకించబడిన దేవుని కుమారుడై యున్నాడు. యేసు ఒక మానవుడై యున్నాడు; దేవుడు ఒక ఆత్మయై యున్నాడు మరియు ఏ మనిషి ఎన్నడూ దేవునిని చూసియుండలేదు, కాని తండ్రియొక్క అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను (18) ఆయన వ్యక్తిత్వము, ఆయన ఉనికి, ఆయన దైవత్వము, ఆయన ఏమైయుండి యున్నాడో అది, ఆయన దేవుడై యున్నాడు. ఆయన దేవునికంటె ఏమియు తక్కువవాడు కాదు లేక ఎక్కువవాడు కాదు. అయినను, ఆయన ఒక మనిషియై యున్నాడు. ఆయన దేవుడు నివశించిన ఒకగృహమై యున్నాడు. ఆయన ఒక మనిషియై యున్నాడు. అది సత్యము. ఆయన దేవుని యొక్క నివాసస్థలమైయున్నాడు. (11)

ఇప్పుడు గుడారమనగా ఏమిటి? ఒక శరీరము, దేవుడు ఒక శరీరములో గుడారమును వేసికొనియున్నాడు. ఒకప్పుడు దేవుడు, పైన ఉన్నతమైన వాడుగా యున్నాడు. ఆయన ఆ పర్వతము మీదికి దిగివచ్చినపుడు, కనీసము ఒక ఎద్దుగాని లేక ఆవుగాని ఆ కొండను తాకినట్లైతే, అది తప్పక చంపబడవలెను. దేవుడు పరిశుద్ధుడైయున్నాడు. (నిర్గమ 19 అధ్యా.) ఇప్పుడు, పరిశుద్ధుడైన దేవుడు పాపమును సహించలేదు, కాబట్టి దేవుడున్న ఆ పర్వతమును ఏదియు తాకరాదు.

తరువాత దేవుడు శరీరధారియై మనమధ్య నివశించినపుడు, యేసుక్రీస్తు రూపములో, ఆయన కుమారుడుగా, ఆయన సృష్టి. అప్పుడు ఆ కుమారుడు ఆయన ప్రాణమును ఇచ్చెను, ఆ రక్తములో నుండి జీవము బయటకు వచ్చి మనమీదికి వచ్చునట్లు దేవునియొక్క రక్తకణము బ్రద్దలాయెను (యోహాను 19:31-34).

మనము ఆ రక్తము ద్వారా కడుగబడి యున్నాము మరియు ఇప్పుడు మనరక్తము, మన జీవము (రోమా 8:3-4), లైంగికవాంఛ ద్వారా జీవించుట ద్వారా వచ్చియున్నది. ఆలాగు మన జీవితమును లోకములోనికి తెచ్చియున్నది. యేసు రక్తము మనలను శుద్ధి చేస్తుంది (1 యోహాను 1:7), పరిశుద్ధాత్మను మనమీదికి పంపుటద్వారా, మన స్వభావమును మార్చివేయును, మనము దైవ స్వభావములోనికి మారుచున్నాము (2 పేతురు 1:3-4); అప్పుడు మనము దేవుని యొక్క నివాసస్థలముగా మారుచున్నాము. (12)

దేవుడు ప్రవక్తద్వారా ప్రవచించి చెప్పియున్నాడు, "వారి హృదయములలో నా ధర్మ విధులను ఉంచెదను.వారి హృదయముల మీద వాటిని వ్రాయుదును" (హెబ్రీ 8:10-13), మానవహృదయము దేవునియొక్క నివాసస్థలముగా ఉండునని అది చూపుచున్నది, మనిషియొక్క తలలోకాదు, కాని మానవుని యొక్క హృదయములో ఆమెన్, వారి హృదయములలో నేను వాటిని వ్రాస్తాను, మరియు వారు నా విధులను గైకొంటారు",

అని ప్రభువు చెప్పెను. మరొక స్థలములో యెహెజ్కేలు 36:24-28లో దేవుడు చెప్పాడు, "ఆ దినమున పాత శరీరసంబంధమైన రాతిగుండెను మీలోనుండి తీసివేసి, నూతన ఆత్మను మీకు ఇస్తాను, నా ఆత్మను మీలో ఉంచుతాను", ఇప్పుడు, అనేకమంది, పెంతికొస్తు ప్రజలైన మీరు సహితము, అనేకసార్లు దాని విషయములో పొరబడుచున్నారు, మీరు నూతన ఆత్మను పొందుతారుబీ అది దేవుని ఆత్మకాదు; అది నీవే. అది దేవుడు కాదు. నీవు కొంచెము సంతోషమును పొందుతావు, కారణము నీవు ఒక నూతన ఆత్మను పొందావు, మరియు నీవు పైకి క్రిందికి ఎగురుతావు, నేలమీద చుట్టూ పరుగులు తీస్తావు, బహుశ, కొంచెము చిన్నగా కేకలువేస్తావు. మరియు భాషలతో మాట్లాడుతావు, మరియు నీవు పరిశుద్ధాత్మను కలిగియున్నావని తలుస్తావు. అది అది కాదు, అది ఒక నూతన ఆత్మ, దేవుడు నీకు ఇచ్చాడు, అది నీవే.

గమనించండి, నీవు నూతన ఆత్మను ఉంచావు. దేవుడు నీకు ఒక నూతన ఆర్మను ఇవ్వవలసియున్నది, లేనిచో నీవు కనీసము ఆయనతో కదలలేవు. నీవు

నీతో కదలలేవు, ఆ పాతదయ్యపు ఆత్మను నీవు కలిగియున్నావు. కాబట్టి ఆయన తప్పక నీలో ఒక నూతన ఆత్మను ఉంచాలి. అప్పుడు నీవు పరిశుద్ధాత్మ వెంబడి నడువగలవు. ఆమెన్.

"నేను నూతన ఆత్మను వారిలో యుంచుతాను. మరియు నా ఆత్మను. వారిలో యుంచుతాను" ఆయన చెప్పాడు, ఆయన నీకు ఒక నూతన ఆత్మను ఇచ్చిన తరువాత, అది నీవుయైయున్నావు. దేవునియొక్క ఆత్మతో నీవు తబ్బిబ్బు చెందవద్దుబీ అది కాదు, అది నీయొక్క నూతన ఆత్మయైయున్నది. కాబట్టి నీవు పరిశుద్ధాత్మ వెంబడినడువగలవు, ఆయన ఎన్నడైనా దానిని నీకు ఇవ్వనట్లైతే, ఆమెన్. కారణము నీవు నీవున్న స్థితిలో ఆయనతో మార్గములో నడువలేవు. తె॥త॥దారుడు. నీవు నీ యొక్క భార్యతో నడువలేవు. నీవు నీయొక్క భర్తతో నడువలేవు, నీవు నీయొక్క పొరుగువానితో నడువలేవు. అలాగైతే నీవు దేవునితో ఎట్లు నడువగలవు? కాబట్టి ఆయన నీవు ఆయనతో నడుచుటకు ముందు, ఒక నూతన ఆత్మను ఆయన నీకు ఇవ్వవలసియున్నది.

కాబట్టి ఆయన ఒక నూతన ఆత్మను నీలోయుంచాడు, మరియు అప్పుడు ఆయన ఆత్మను నీలో ఉంచుతాడు, నీకు ఒక నూతన ఆత్మను ఇస్తాడు, ఒక నూతన నిర్మాణము, ఒక నూతన విశ్వాసము, అప్పుడు నీలో ఆయన తనయొక్క పరిశుద్ధాత్మ ఉంచుతాడు. (హెబ్రీ 3:1-6), (13)

పరిశుద్ధాత్ముడు మానవహృదయములోనికి వచ్చినపుడు, పాపపు ప్రశ్న పరిష్కరించ బడియున్నది (హెబ్రీ 10:2; 1 యోహాను 5:18). అది తర్కమును క్రింద పడవేస్తుంది. అది మనయొక్క జ్ఞాన వ్యవహారమునకు పైగా వెళుతుంది. ఇప్పుడు, ఈ దినమున మత సంబంధమైన ప్రజలతో ఎన్నో ఎత్తుపల్లములు ప్రవేశించుటకు కారణము ఏమనగా, కారణము అది వారియొక్క క్రీస్తును గూర్చిన జ్ఞాన యుక్తమైన ఆలోచనయై యున్నది. మరొక మాటలో అదే వారియొక్క మనస్సులో యున్నది, మరియు వారి హృదయములో అది లేదు. దానిని చూశారా? వారు కేవలము మానసికముగా దానిని నమ్ముతారు. మరియు నీ మనస్సు తర్కిస్తుంది. అది అలా యుంటుందా? దైవికస్వస్థత అలా యుంటుందా? పరిశుద్ధాత్మ యొక్క

బాప్తిస్మము అలా యుంటుందా? ఇప్పుడు, జ్ఞాన యుక్తమైన తర్కమువలె యున్నది. దాని అది హృదయములోనికి వచ్చినపుడు, అది ఒక విశ్వాసమైయున్నది (రోమా. 10:8-13), అది ఒక సరియైనది. దానిని గూర్చి ఎంతమాత్రము ఏ ప్రశ్నయు లేదు. అది. అంతయూ శాశ్వతముగా పరిష్కరించ బడినది. అది నీ హృదయములో యున్నది. మరియు నీ హృదయము తర్కించదు, కారణము అది సింహాసనమై యున్నది, అది హృదయములో సర్వశక్తునియొక్క నివాసస్థలమై యున్నది. (14)

పరిశుద్ధాత్ముడు ప్రతి కదలికను క్రీస్తువలె చేస్తాడు. అది క్రీస్తువలె నిన్ను చేస్తుంది. ఆత్మయొక్క ఫలములు ఏమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, మంచితనము, సాత్వికము, దయాళుత్వము, సహనము, విశ్వాసము (గలతీ. 5:22). మన ఉద్రేకములను పరిశుద్ధాత్ముడు నియంత్రణ చేస్తాడు. అవి అవియే,

మన ఉద్రేకము, ఎంతో పైకి క్రిందికి ఎగురుటకాదు. నీవు దానిని చేస్తావు. ఒక ఉత్సాహధ్వనిని అది నీకు తెస్తుంది. అయితే పరిశుద్ధాత్ముడు, నిన్ను దేవునియొక్క నియంత్రణ లోనికి తెచ్చి నడుపుతాడు. అప్పుడు నీవు సమాధానముతో మరియు ప్రేమతో సంతోషముతో, దీర్ఘశాంతముతో, మంచితనముతో, సాత్వికముతో, దయాళుత్వముతో, సహనముతో నడుస్తావు. మీరు చూశారా? అది ఏదో నీవు చేయునదికాదు, అది నీలో పరిశుద్ధాత్ముడు చేయునదైయున్నది. మీరు చూడండి, అది ఇక ఎంతమాత్రము నీ వ్యక్తిగతమైన తలంపు నీ సొంత తలంపుకాదు. అది నీకు స్పృహ లేకుండానే కదులుచున్న పరిశుద్ధాత్ముడై యున్నాడు. ఓ, దానినిబట్టి ప్రపంచము చుట్టూ నేను స్తుతులతో కేకలు వేయాలనుకొనుచున్నాడు.

సజీవమైన దేవుని సంఘమా, అక్కడే మన యొక్క పెంతికొస్తు ఉద్యమము తప్పి పోయినది. మనము కొంత మానవకల్పితమైన సంగీతమును, చప్పట్లు కొట్టుటను, ఉద్రేకముతో పైకి క్రిందికి ఎగురుటను తయారుచేసుకొన్నాము. తె॥తే॥ దారుడు, మనము తిరిగి వీధులు లోనికి వెళ్ళినప్పుడు, మన జీవితములను పరిశుద్ధాత్ముడు ఏలుటలేదు, పరిశుద్ధాత్మతో మన జీవితములు సహకరించుటలేదు.

తె॥తు॥దారుడు. మనము పరిశుద్ధాత్మను కలిగియుండలేదు. అది మీగడ తీసిన పాలు కాదు. కాని, సోదరుడా, సంఘమునకు అవసరమైయున్నది అదియే. పరిశుద్ధాత్మ ద్వారా మాత్రమే జీవము రాగలదు. (15) సంఘము తప్పక క్రీస్తుయొక్క స్థానమును తీసుకొనవలసియున్నది, ఆయన పరిచర్యను కొనసాగించవలసియున్నది. నాయందు విశ్వాసముంచువాడు, నేను చేయు క్రియలు వాడును చేయును, కొంతకాలమైన తరువాత లోకము నన్ను మరి ఎన్నడును చూడదు. అయితే మీరు నన్ను చూతురు. యుగసమాప్తి పర్యంతము నేను మీతో కూడా యుంటాను (యోహాను 14:12-19).

దేవుడు ఒక మనిషియొక్క స్వరూపములో జీవించుచున్నాడు. ఆ జీవిలోనికి తన్ను తాను ప్రతిబింబింప చేసికొనుచున్నాడు, పరిపూర్ణమైన ఆరాధన! మనలోని దేవుడు, ఆయన గుడారమై యున్నాము, దేవుడు తన్నుతాను ప్రత్యక్షపర్చు కొనుచున్నాడు.

కాబట్టి మీరు చూడండి, మనమందరము ఈ నివాసస్థలమునకు వెళ్ళుటకు ప్రయత్నించ గోరుచున్నాము, అదే సజీవదేవుని యొక్క ఆలయము (2 కొరింథీ 6:16).

ఆయన తన సంఘమును పైకి తెచ్చియున్నాడు. ఆయన తన ప్రజలను పైకి తెచ్చుచున్నాడు. అలాగైతే పేతురు ఇక్కడ చెప్పుచున్నాడు. మొదట, ఏడు విషయములు, విశ్వాసము, సద్గుణము, (చూడండి, పైకి వస్తుంది), జ్ఞానము, ఆశానిగ్రహము, సహనము, దైవభక్తి, సహోదర ప్రేమ, మరియు అప్పుడు దేవునియొక్క ప్రేమ; పరిశుద్ధాత్మ. క్రీస్తు, పరిశుద్ధాత్మ అను వ్యక్తిగా నీమీదికి వచ్చుట, నిజమైన పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము ద్వారా, మరియు ఈ సద్గుణములన్నియు నీవు నీలో కలిగి ముద్రించబడియున్నావు. అప్పుడే, దేవుడు ఒక గుదారములో జీవించును, కట్టడము అని పిలువబడేది, సజీవమైన దేవునియొక్క సజీవమైన ఆలయము, దేవుని యొక్క నివాసస్థలము (2 పేతురు 1:3-11; 1 కొరింథీ 3:16-17; 1 కొరింథీ 6:19-20).

మీ విశ్వాసమునకు సద్గుణమును కలుపుకొనండి. మీ సద్గుణమునకు జ్ఞానమును కలుపుకొనుడి; మీ జ్ఞానమునకు ఆశానిగ్రహమును కలుపుకొనుడి; మీ ఆశానిగ్రహమునకు సహనమును కలుపుకొనుడిబీ మీ సహనమునకు దైవభక్తిని కలుపుకొనుడి, మీ దైవభక్తికి సహోదర ప్రేమను కలుపుకొనుడి, మీ సహోదర ప్రేమకు పరిశుద్ధాత్మను చేర్చుడి, మరియు క్రీస్తు వస్తాడు. కారణము సరిగ్గా ఆయన క్రింద పరిశుద్ధాత్ముడున్నాడు, అది సంఘములోని ఈ సద్గుణములను ప్రత్యక్షపర్చుటకు పరిశుద్ధాత్మయై యున్నది.

ఇప్పుడు, దేవుడు నివశించు గృహము అదియే, ఒక పట్టణముపై ఎత్తైన శిఖరము మీదున్న ఒక పెద్దగంటతో కాదు, అయితే, "నాకు ఒక దేహమును అమర్చితివి". దేవుడు నివశించే ఒకగృహము, దేవుడు నడిచే ఒక గృహము, దేవుడు చూసే ఒక గృహము, దేవుడు లోపలమాట్లాడే ఒక గృహము, లోపల దేవుడు పనిచేసే ఒకగృహము, దేవునియొక్క సజీవమైన సాధనములు. నీలో దేవుడు రెండు కాళ్ళమీద నడుచుచున్నాడు, మహిమ, "నీతిమంతుని అడుగులు యెహోవా చేత ఆదేశించబడును", దేవుడు నీలో నడుచుచున్నాడు, ఏలయనగా, మీరు మనుషులందరిచేత చదువబడు వ్రాయబడిన పత్రికలైయున్నారు. (2 కొరింధీ 3:1–3), మరియు క్రీస్తు యొక్క జీవము మీలో యున్నట్లైతే, క్రీస్తు కలిగియు జీవమునే మీరును కలిగియుంటారు. (12)

ఇప్పుడు, అనేకమంది ప్రజలు అది చెపుతారు, నేను పరలోకము వెళతాను. ఎందుచేత ననగా నా విశ్వాసము ఆ రీతిగా చెపుతుంది. నేను ఒక సంఘమునకు చెందియున్నాను. నేను బాగుగానే యున్నానని నా విశ్వాసము చెప్పుచున్నది.

ఇప్పుడు, నేనునూ దేవునియొక్క కృపను నమ్ముతాను. అయితే చూడు నీ విశ్వాసము ఏమై యున్నప్పటికి లెక్కరాదు, నీ విశ్వాసమును బట్టి నీకు తీర్పు తీర్చబడదు; నీయొక్క క్రియలను బట్టి నీకు తీర్పు తీర్చబడుతుంది (యాకోబు 2:14–26), మరియు నీవు చనిపోయి నపుడు మరణము నీయొక్క ఆత్మను మార్చదు; అది నీ నివాస స్థలమును మాత్రమే మార్చుతుంది. అది కేవలము గృహములనే నీకు మార్చుతుంది. మరియు నీవు నీయొక్క పాపములలో చనిపోయినట్లైతే, ఇప్పుడు

నీవు జీవించుచున్న దానికంటె బహుహీనమైన నివాసమునకు వెళతావు (లూకా 16:19–31). కాని నీవు క్రీస్తులో చనిపోయినట్లైతే, నీవు క్రీస్తుతోయుంటావు, ఏలయనగా ఆయన మార్గమైయున్నాడు (ఫిలిప్పీ 1:21–26). (16)

మరియు గుర్తుంచుకో, నీవు చనిపోయినపుడు మరియు నీయొక్క ఆత్మ నిన్ను విడిచిపెట్టినపుడు, అది ఎన్నడూ మారదు. లేదండి. మరణము ఆత్మను మార్చదు. అది నివాసస్థలమును మార్చుతుంది, కాని అది ఇంకనూ అదే ఆత్మయై యున్నది. కాబట్టి అది తిరిగి జన్మించకపోయినట్లైతే, (యోహాను 3:3–8), మరియు నిత్యుడైన దేవునిలో ఒక ఆత్మ ఒక భాగమైయున్నది, అది ఆరంభమును కలిగియున్నది. ఆరంభించబడిన ఏదైనను అంతమును కలిగియున్నది. ఆ కారణమును బట్టియే దేవుడు మాత్రమే నిత్యుడై యున్నాడు.

నీవు తిరిగి జన్మించి మరియు నిత్యజీవమును కలిగియుండకపోయినట్లైతే, (యోహాను 5:24), (గ్రీకు భాషలోని మాట, జో (206) అనగా భావము, "దేవుని యొక్క సొంత జీవము", నీలోయున్నది), నీవు నశిస్తావు. కాని నీలోయున్న దేవుని జీవము, దేవుడు ఎలా నశించదో నీవును ఎంతమాత్రము నశించవు, కారణము నీవు ఒక కుమారుడవు, దేవునియొక్క సంతానమైయున్నావు, మరియు నిత్యజీవమును కలిగియున్నావు. (రోమా 8:12–17). ఓ, అదే సంఘమునకు అవసరమైయున్నది. అప్పుడు దేవుడు నీలో యున్నప్పుడు, అప్పుడు ఆయన తన సొంతజీవమును నీలో జీవిస్తాను. చూడండి? మరియు ఆ కారణమును బట్టియే మనము క్రైస్తవులమని ఎరిగియున్నాము. అప్పుడు నీవు నీ సోదరుని పట్ల శ్రద్ధ కలిగియుంటావు. (17) స్త్రీ పురుషులారా, మన జీవితములను దులిపే మరియు మనము ఎక్కడ నిలబడి యున్నామో, మనలను మనము పరీక్షించుకొనుటకు ఇది సమయమై యున్నది, ఏలయనగా మరణము దానిని మార్చజాలదు. మోషే మరియు ఏలీయాలు వారు వెళ్ళిపోయి రెండువేల సంవత్సరములై యున్నది; దరిదాపుగా 2500 సంవత్సరములు మరియు ఇక్కడవారు అదే స్వభావముతో అనే కార్యములను చేయుచున్నారు (మత్తయి 17:1–18).

మరణము ఒక మనిషికి ఏమీ చెయ్యదు కాని అతనియొక్క నివాసస్థలమును మార్చుతుంది, మరణము నీ స్వభావమును మార్చదు, మరణము నీ విశ్వాసమును మార్చదు, మరణము నీలోని ఏదియు మార్చదు కాని నీ నివాసస్థలమును మార్చుతుంది (యోహాను 14:1-3)

నీవు దేవుని యొక్క వాక్యమును అనుమానించువాడవైతే, అక్కడను నీవు ఒక అనుమానించువారవైయున్నావు. నీవు ఎంత పరిశుద్ధుడివిగా యున్నప్పటికి నేను లెక్కచేయను, నీవు ఎలా జీవించినను, నీవు ఎంతమందిగా జీవించినను నేను లెక్కచెయ్యను, అది ఒక్క రవ్వంత కూడా నీవు మరణించినతరువాత నిన్ను మార్చదు, అది కేవలము నీ యొక్క నివాస స్థలమును మార్చుతుంది. మరియు అది వ్రాయబడి యున్నట్లుగా నీవు దేవుని వాక్యమును ఉన్నది యున్నట్లుగా నీవు అంగీకరించక పోయినట్లైతే, నీవు అక్కడ దానిని చేయలేవు. కాబట్టి, కంగారుపడవద్దు. నీవు అక్కడ ఉండవు.

దానిని నీవు దానియొక్క సంపూర్ణతలో అంగీకరించవలసియున్నది, అది సత్యమని ఋజువు చేయబడిన శక్తితో, అది ఏమైయున్నదో దానియొక్క ప్రత్యక్షతతో నీవు దానిని అంగీకరించవలెను, లేనిచో నీవు దానిలో భాగము కాలేవు. అదియే ఆయన మాటయై యున్నది. ఆయన దానిని లేపుతానన్నాడు, ఆయన తన మొదటి ఈష్టరు ఉదయమున ఆయన తన వాక్యమును నెరవేర్చినట్లుగా, కేవలము ఆయన వాక్యము బయటకువచ్చి యున్నది, మరియు ఆ వాక్యముతో చనిపోయినవారు, ఆయన వాక్యమును నమ్మినవారు, ఆయన వాక్యము సత్యమని ఋజువు చేయబడినవారు బయటకు వచ్చిరి. (18)

Reference:

[1] Who Is This Melchisedec", (65-0221E), par 48-49

(2) "Dedication" (59-0708M), par E-5

(3) It Wasn't So From The Begining" (60-0306), par E-10

[4] Things That Are To Be" (65-1205), par. E 37-38

[5] What House Will You Build Me" (65-1121), par 21.

[6] Raising Jairus Daughter", (56-0731), par E-23

[7] "India Trip Report, (57-01268), par E-58

[8] "A Hidden Life" (55-1006A), par E-25

[9] "Hebrews Chapter 1, (57-0821) par, 129-130

[10] "Hebrews Chapter 2" (57-0825E). par. 121-124

[11] "Questions & Answers On Hebrews Part 2, (57-1002), par. 435-439

[12] The Stature of a Perfect Man" (62-1014M), par. 69-74, 75-77, 84, 341, 451, 346

[13] The Inter Veir (56-0121), par. E-59-60

[14] The Infallible Proof of the Resurrection" (57-0114), par. E-32.

[15] What Does It Take to Make a Christian Life" (57-0113), par. E-35

(16) To Whom Woulde Wo Go" (50-0506), par. E-17.

[17] "Convinced Then Concerned". (62-0118), par E-52

(18) "Recognizing Your Day and Its's Message" (64-0726M), par 68-70

Spiritual Building Stone No. 18 (new 2013) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany.

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) GKonduru,
Krishna Dist, A.P., Pin - 521 230. Cell 96033 51718.

(First Print: June 2014, 1000 copies)